























అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి





- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవ తెలంగాణ-కొండపాక

వేసవిలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉన్నందున నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్ని మాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అగ్నిమాపక వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. గురువారం సమీకృతం జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ చేతుల మీదుగా వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించాలని తెలిపారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశాలున్నాయని అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అగ్నిమాపక అధికారులకు చెప్పారు. అలాగే అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి సురేష్ కుమార్, అగ్నిమాపక కేంద్రీయ అధికారి రాజ్ కుమార్ మరియు అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

మన ఊరు మన బడిపై కలెక్టర్ అసహనం

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో మన ఊరు మనబడి పనులు నత్తనడకన నడుస్తున్నాయని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో పాఠశాలల్లో పనుల గురించి ఎంఈవో, ఎంపిడిఓ, ఎంపిఓ, ఇంజినీరింగ్ విభాగం ఈఈ, డీఈ, ఎఈ నిర్మాణ ఏజెన్సీలు, సర్పంచ్‌లతో కలిసి పాఠశాలలవారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ఈ అకాడమిక్ సంవత్సరం ముగిసేలోపు పనులను పూర్తి చేయాలన్నారు. ఈజీఎస్ పనుల జనరేట్ చేసిన ఎస్టిమేట్ వివరాలను అందించాలని డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డికి తెలిపారు. ఎంపిడిఓ, ఎంపిఓ లు ఈజీఎస్ పనులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎఈలు ఇప్పటి వరకు అయిన పనులకు ఎఫ్టిఓ జనరేట్ చేయాలన్నారు. కలరింగ్ ఏజెన్సీ కి మెథర్ మెంట్ షిట్ అందించాలన్నారు. ఎంపిడిఓ ఎంపిఓ లు ఏఈ లకు తోడ్పాటునందించాలన్నారు. హబ్సీపూర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమావేశం లో అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ ఆహ్మద్, డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి , పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్

- నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- భారత దేశ ఖ్యాతిని విశ్వమంతా చాటిన నేత అంబేద్కర్
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి



నవ తెలంగాణ-నర్సాపూర్

ఎన్నో కష్టాలకు ఓర్చి భారతదేశ రాజ్యాంగాన్ని రచించి, ప్రపంచంలోనే ఒక మంచి గుర్తింపు పొందిన మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని బిజిలిపూర్ గ్రామంలో మండల సీనియర్ నాయకులు చిట్యాల పోచయ్య-స్వరూప దంపతులు ఏర్పాటు చేసిన డాకర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. బిజిలిపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మి బాలపోచయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ తాను పడ్డ కష్టాలు, బాధలను ఇంకెవరు కూడ పడొద్దని, ఇది కేవలం చదువుతోనే సాధ్యమని గ్రహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించినట్లుగానే డాక్టర్ అంబేద్కర్‌ను గౌరవించాలనే సదుద్దేశ్యంతోనే భారతదేశంలో ఎక్కడ లేని విధంగా 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ అందరి అభ్యున్నతి కోసం పాటుపడ్డ గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు, అంటరానితనానికి గురైనాగాని పట్టిన పట్టు విడవకుండా విదేశాలలో ఉన్నత చదువులు చదివి భారత దేశ రాజ్యాంగాన్ని రచించి, భారతదేశ ఖ్యాతిని విశ్వమంతా చాటిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని ఆమె అన్నారు. సమాజంలో అందరు సమానమేనని, కుల వివక్షతను విడనాడాలని, ఆయన ఆశయాలే ధ్యేయంగా రచించ బడిన రాజ్యాంగం ద్వారానే ఈ రోజు అందరు పదవులు పొందుతున్నారని ఆమె తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించడం కోసం నూతనంగా నిర్మిస్తున్న రాష్ట్ర సచివాలయ భవనానికి అంబేద్కర్ పేరును సీఎం కేసీఆర్ పెట్టారని గుర్తు చేశారు.

విగ్రహదాతలకు ఘన సన్మానం

బిజిలిపూర్ గ్రామంలో తమ స్వంత డబ్బులతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, విగ్రహావిష్కరణ తమ చేతుల మీదుగా చేయించిన విగ్రహదాతలు, మండల సీనియర్ నాయకులు చిట్యాల పోచయ్య-స్వరూప దంపతులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కోశాధికారి బండారి గంగాధర్, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, సర్పంచులు లక్ష్మి బాలపోచయ్య, పూల అర్జున్, గొల్ల చంద్రకళ శ్రీశైలం, బాబురావు, ఎంపీటీసీలు నర్సింహారెడ్డి, దశరథ, ఉపసర్పంచ్ షేక్ జహంగీర్, కామిని శ్రీనివాస్, కార్మిక విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, మండల యువత అధ్యక్షులు తాటి పవన్ గుప్త, సీనియర్ నాయకులు వాకిటి హనుమంతరెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, గూడూరు యాదగౌడ్, బిజిలి పూర్ నవీన్ గుప్త,రమేష్ రెడ్డి, యుద్ధంరెడ్డి, శభాష్ పల్లి పానగారి వెంకటేష్, కమ్మరి బ్రహ్మాచారి, కుక్కల ముత్యాలు, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మామిడి నర్సారెడ్డి, చింత స్వామి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, ఆంజనేయులు, దండోరా జిల్లా ఇంచార్జి చెట్లపల్లి యాదగిరి, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు సామల వెంకటేష్,గ్రామంకమిటీ అధ్యక్షులు శామీర్ పేట హన్మంత్, కృష్ణ, వార్డు సభ్యులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



ఎన్నికలెప్పుడొచ్చిన బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

నవతెలంగాణ-పాపన్నపేట

తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చిన బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని మెదక్ జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పాపన్నపేట మండల పరిధిలోకి ఎల్లపూర్ గ్రామం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు మోటార్ సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధారిపల్లి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యుడి నడ్డి విరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేపర్ లీక్ అని బండి సంజయ్ జైలుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను కేంద్రం కాపీ కొడుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు మన తెలంగాణా రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గ పరిధిలో కరెంటు, నీళ్లకు ఢోకా లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కుమ్మరి జగన్నాథం, మండల ఎంపిటీటీ ఫోరం అధ్యక్షుడు వడ్ల కుబేరుడు, సర్పంచులు తిమ్మయ్యగారి గురుమూర్తి గౌడ్, బాపురెడ్డి, కొత్తూరు స్రవంతి, వెంకట్ రాములు, జీవన్ రెడ్డి, దాన య్య, దాసయ్య, లక్ష్మీ, లింగారెడ్డి, నర్సింలు గౌడ్, రాజు, ఏడుకొండలు, బి.ప్రమీల, హీరాలాల్, ప్రేమ్, ఎంపిటిసిలు కొడపాక రాములు, కొత్త సరస్వతీ, అనూరాధ, పబ్బతి వసంత, లక్ష్మీ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 2
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 14 ఏప్రిల్ 2023

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం మనువాదాన్ని మట్టుపెడదాం

- పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్రలు, రక్తదాన శిబిరాలు
- సామాజిక న్యాయ పాదయాత్రలు • అణచివేత, ఆర్థిక దోపిడిపై జమిలీ పోరాటాలు
- నేడు అంబేద్కర్ జయంతి వేడుకలు, భారీ ర్యాలీలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...మనువాదాన్ని మట్టుపెడదాం' ఇప్పుడీ నినాదం రాజకీయ పోరాటంగా మారింది. దేశంలో బీజేపీ మతోన్మాదం, నిరంకుశ ఆర్థిక విధానాల వల్ల విసిగిన జనం సమరానికి సిద్ధమవుతున్నారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలో మతోన్మాద దాడులు పెరిగాయి. రాజ్యాంగానికి ప్రమాదం వాటిల్లింది. రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం చేయబడ్డాయి. దళితులు, మైనార్టీలు, బహుజనులు, మహిళలపై దాడుల పెరిగాయి. బీజేపీ మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, సామాజిక శక్తులు సంఘటితమవుతున్నాయి. పూలే, అంబేద్కర్ సందేశ్ యాత్రలు, సామాజిక న్యాయ పాదయాత్రలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. మహనీయుల స్ఫూర్తితో ఆర్థిక పోరాటాలు, సామాజిక అణచివేతపై జమిలీ పోరాటాలు సాగిస్తున్నారు.

పూలె, అంబేద్కర్ సందేశ్ యాత్రలు

సామాజికోద్యమ స్ఫూర్తి ప్రధాత జ్యోతిరావుపూలె, రాజ్యాంగ నిర్మాణ, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేదర్కర్ సందేశ్ యాత్రను నిర్వహించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోల్, పటాన్‌చెరు, జహీరాబాద్, సిద్దిపేట, మెదక్ ప్రాంతాల్లో కేవీపీఎస్ ఊరూరా తిరుగుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మతోన్మాద ప్రమాదాన్ని ప్రజల్లో ఎండగట్టారు. ఆయా నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రజల్ని చైతన్య పరిచారు. కరపత్రాల ద్వారా బీజేపీ ప్రమాదాన్ని వివరించారు. కేవీపీఎస్ నిర్వహించిన పూలె, అంబేద్కర్ సందేశ్ యాత్రకు వివిద దళిత సంఘాలు, బీసీ సంఘాలు, సామాజిక సంఘాలు, మేథావులు మద్దతు తెలిపారు. సంఘీభావంగా యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ మతోన్మాద మనువాద సిద్ధాంతాన్ని మట్టుపెట్టే పోరాటంలో తాము కలిసి సాగుతామని ప్రకటించారు. పూలె, అంబేద్కర్ సందేశ్ యాత్రలకు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్, జిల్లా అధ్యక్షులు అశోక్ నాయకత్వం వహించారు. 14న కేవీపీఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాలు నిర్వహించనున్నారు. బైక్‌ర్యాలీలు, సభలు నిర్వహించి బీజేపీ మతోన్మాదాన్ని ఎండగట్టనున్నారు.

సామాజిక న్యాయ పాదయాత్రలు

మనువాద సిద్ధాంతాన్ని రాజ్యాంగంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ కుట్రల్ని ఎండగడుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ పాదయాత్రలు నిర్వహించారు. ఈ నెల 6న కార్మికోద్యమ నిర్మాత బీటీ రణదీవె వర్ధంతి నుంచి 14 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వరకు సీఐటీయూ సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహించింది. 13న సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో 10కె, వాక్ ఫర్ సోషల్ జస్టిస్ సామాజిక న్యాయ పాదయాత్రలు నిర్వహించారు. సంగారెడ్డి జిల్లాలో కంది మండల కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు యాత్రను ప్రారంభించి నడిచారు. సంగారెడ్డి కలెక్టరేట్ వరకు మండుటెండల్లో యాత్ర నిర్వహించి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. మెదక్, సిద్దిపేటలోనూ కార్మికులు పాదయాత్ర చేశారు. సీఐటీయూ చేపట్టిన పాదయాత్రలో కేవీపీఎస్, అంబేద్కర్ సంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి, వృత్తి సంఘాలు పాల్గొన్నాయి. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.





నేడు అంబేద్కర్ జయంతివేడుకలు

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్ని ప్రభుత్వం ఘనం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. జయంతి వేడుకల సందర్భంగా దళిత సంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. దళిత, సామాజిక సంఘాలు ఎవరికి వారు కాకుండా అందరూ ఐక్యంగా మహానీయుల జయంతుల సందర్భంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. దేశంలో బీజేపీ మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కొవడంలో అన్ని సామాజిక సంఘాలు ఐక్యం కావాల్సిన అవసరముందని పలువురు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మేథావులు పేర్కొంటున్నారు.

మహనీయుల స్ఫూర్తితో మనువాదంపై పోరు

ఏప్రిల్ మాసమంతా మహనీయుల జయంతులు, వర్ధంతులున్నాయి. వారి సాగించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడమే కాకుండా ప్రస్తుతమున్న మతోన్మాద, కులోన్మాద పోకడలకు వ్యతిరేకంగా పోరాడాలి. దేశానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రమాదకంగా మారాయి. వాటి మూల సిద్ధాంతమైన మనువాదాన్ని తీసుకొచ్చి దేశ ప్రజలపై రుద్దాలని చూస్తున్నాయి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద, సార్వభౌమత్వం, సమాఖ్య విధానాలకు జీవం పోస్తే బీజేపీ చెప్పే మనువాదం చాపుర్వర్ణ వ్యవస్థకు జీవం పోసింది. అందుకే మనువాద బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలి. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల్ని నిర్వీర్యం చేసి అమ్మేస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మేయడం వల్ల రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేయాలనేది బీజేపీ లక్ష్యం. అందుకే దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలు, బహుజనులు, ఓసీల్లోని పేదలు సైతం ఐక్యంగా బీజేపీ మతోన్మాదం, ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

- అతిమెల మాణిక్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

వీవోఏలకు కనీస వేతనం చెల్లించాలి

నవ తెలంగాణ-సిద్దిపేటఅర్బన్



రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ , రాష్ట్ర కార్యదర్శి కిష్టారెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిడి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన పిఆర్సి 30 శాతం పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వి ఓఏలకు సెర్ప్ ద్యోగు లు గా గుర్తించడంతోపాటు ఆరోగ్య భీమా మరియు ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి అని అన్నారు. ప్రతినెల వేతనం సొంత ఖాతాలో జమ చేసి వారికి గుర్తింపు కార్డులు మరియు యూనిఫామ్ వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు గ్రామాల్లో ఉన్నత అధికారుల ఒత్తిడితోపాటు రాజకీయ నాయకులు ఒత్తిడి కూడా అరికట్టాలని అన్నారు ఆన్లైన్ ద్వారా చేస్తున్న పనులకు ప్రభుత్వమే కంప్యూటర్లు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివోఏలు యమునా మహేష్ వినోద మల్లేశం శంకర్ ఆంజనేయులు లక్ష్మణ్ తో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

పెంచిన కరువు భత్యం అన్ని పరిశ్రమల్లో అమలు చేయాలి

సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ- గజ్వేల్



పెంచిన కరువుభత్యంను అన్ని పరిశ్రమలో అమలు చేయాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కరువు భత్యం పాయింట్లు రూ.1,659 నుండి రూ.1,733 పెరిగాయన్నారు. ఈ పెరిగిన కరువు బత్యం ఒకటి ఏప్రిల్ 2023 నుండి 31 అక్టోబర్ 2023 వరకు వర్తిస్తాయన్నారు. జిల్లాలో ఉన్న షెడ్యూల్ ఇంజనీరింగ్, ఫార్మా జీవో లతో పాటు వివిధ పరిశ్రమల్లో ఉన్న కాంట్రాక్ట్ లేబర్ జీవో 11 అమలు జరిపి విడియే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జీతాలు పెంచుతు ఐదు జీవోలు తయారుచేసి అభయన్స్ పెట్టడం జరిగిందని వాటిని వెంటనే గెజిట్ చేసి విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో కార్మికులకు కనీస అవసరాలు తీరడం లేదని అన్నారు. సిద్దిపేట జిల్లాలో ఇఎస్ఐ లోకల్ ఆఫీస్, డిస్పెన్సరల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికుల ద్వారా వేల కోట్ల రూపాయలు ఈఎస్ఐ కి జమ అవుతున్న కార్మికులకు మాత్రం నష్టం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి జిల్లాలో నెలకొన్న కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి నాయకులు రంగారెడ్డి. స్వామి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ వెల్దుర్తి



కుటుంబ కలహాలతో విషం తాగిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మాసాయిపేట మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. వెల్దుర్తి మండల పరిధిలో యశ్వంతరావు పేట గ్రామానికి చెందిన లక్ష్మీ కిష్టయ్య దంపతులకు చెందిన కల్పన 21 సంవత్సరాలు గత రెండున్నర సంవత్సరాల క్రితం మాసాయిపేట గ్రామానికి చెందిన పాపని గణేష్ కు ఇచ్చి వివాహం చేసామన్నారు గత కొన్ని రోజుల నుండి కుటుంబ కలహాల వల్ల బుధవారం రాత్రి మాసాయిపేటలోని తన సొంత ఇంట్లోనే విషం తాగి ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు గమనించిన కుటుంబ సభ్యులు గాంధీ ఆస్పత్రి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు తెలిపారు తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు పోస్టుమార్టం నిర్వహించి మాసాపేటకు తరలిస్తున్నట్లు చేగుంట పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృతురాలికి ఏడాది వయసుగల పాప ఉన్నట్లు తెలిపారు

కుటుంబ కలహాలతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ దుబ్బాక రూరల్



కుటుంబ కలహాలతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి మధిర గ్రామం మల్రికుంటలో గురువారం జరిగింది. ఎస్సై బత్తుల మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మల్రికుంట గ్రామానికి చెందిన కూర మహేందర్(38) గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ భార్య ఇద్దరు పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలంగా భార్యాభర్త మధ్య కుటుంబ కలహాలతో తీవ్రంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం రాత్రి అందరూ తిని పడుకున్నాక, ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మహేందర్ తన సొంత వ్యవసాయ క్షేత్రంలో ఉన్న హైటెన్షన్ విద్యుత్ స్తంభానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జరిగిన ఘటనను గురువారం ఉదయం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి నరసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రభుత్వం టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు

నవతెలంగాణ సంగారెడ్డి



ప్రభుత్వం టీచర్ల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం యూటీఎఫ్ కార్యాలయంలో సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాబోయే వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు చాలా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుంచి నేటి వరకు టీఎస్ యుటిఎఫ్ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం మడమ తిప్పని పోరాటం చేసిందన్నారు. అధికారులను, ప్రభుత్వ పెద్దలను మెప్పించి అవసరమైతే ఉద్యమం ద్వారా ఒత్తిడి పెంచి ఎన్నో సమస్యల పరిష్కారానికి మార్గం చూపిందని తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, బి. అరుణశ్రీ, సిహెచ్. కృష్ణంరాజు నాయకులు ఆర్. సింహాచలం, యం. విజయానంద్, జి. ప్రభాకర్, ఆర్. శ్యాంప్రసాద్, జగన్మోహన్, యం. జ్యోతి,యం. సుచరిత, టి. స్వప్న, నర్సింగరావు, వెంకయ్య, వెంకటేష్, విజయ్ కుమార్, రజియోద్దీన్ పాల్గొన్నారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌కు ధర్మకర్త ఫిర్యాదు

నవ తెలంగాణ కొమురవెల్లి



మల్లన్న ఆలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి మహేష్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలయ ధర్మకర్త సాయి యాదవ్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మహేష్ పై నేర ఆరోపణలు ఉన్నాయని పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయి ఉందని, అలాంటి వ్యక్తికి ఆలయంలో ఉద్యోగం ఎలా ఇచ్చారని ఆలయ ఈఓ బాలాజీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ విషయంపై కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

మనువాదానికి గోరికడదాం

- ఆర్థిక దోపిడీ.. సామాజిక అణచివేతపై జమిలీ పోరాటం
- మతోన్మాదంపై కదం తొక్కిన కామ్రేడ్లు • సంగారెడ్డి వరకు సామాజిక న్యాయ పాదయాత్ర
- జెండా ఊపి యాత్ర ప్రారంభించి నడిచిన చుక్క రాములు





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మతోన్మాదం, మనువాదానికి గోరికట్టేందుకు కార్మిక, కర్షకులు సంఘటితంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా గురువారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో 10కె, వాక్ ఫర్ సోషల్ జస్టిస్ పాదయాత్ర నిర్వహించారు. కంది మండల కేంద్రం నుంచి సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు మండుటెండల్ని సైతం లెక్క చేయకుండా కామ్రేడ్స్ మతోన్మాదానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. కంది కేంద్రంలో చుక్క రాములు డాక్టర్ బీఆర్ అంబేదర్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రలో నడిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని కాపాడు కుందాం....మనువాదాన్ని మట్టిపెడదాం...కుల అణచివేత, వివక్షను అంతం చేద్దాం... మతోన్మాద, విచ్ఛిన్నరక శక్తులను ప్రతిఘటిద్దాం... కార్మిక వర్గం ఐక్యతను కాపాడుకుందాం అనే నినాదంతో సీఐటీయూ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహించిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో క్రైం రేటు మూడింతలు పెరిగిందన్నారు. దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి కాలం చెల్లిన మూడు వేల సంవత్సరాల నాటి మనువాదాన్ని రాజ్యాంగంగా గుర్తించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు చేస్తున్నామన్నారు. మతోన్మాదాన్ని అడ్డుకోకపోతే లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక న్యాయం కోసం జమిలీ పోరాటాలు సాగించాల్సిన అవసరముందన్నారు. అప్పుడే బీజేపీ మతోన్మాదాన్ని వెనక్కు నెట్టగలమన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మల్లేశం, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సాయిలు, సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ మాట్లాడుతూ బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో దళితులు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ఒక పక్క మతం పేరిట ఉన్మాదానికి పాల్పడుతునే మరో పక్క రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కుతున్న రిజర్వేషన్ ఫలాల్ని నేలపాలు చేయాలని చూస్తుందన్నారు. లౌకిక, ప్రజాస్వామిక, సామాజిక శక్తులు, సంఘాలు ఐక్యంగా పోరాడాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కె.రాజయ్య, బాగారెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఎం.యాదగిరి, ప్రవీణ్, నాగేశ్వర్‌రావు, విద్యాసాగర్, సురేష్, బాబురావు, శ్రీనివాసరెడ్డి, కొండల్‌రెడ్డి, భూషణం, రమేష్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహులు, కంది అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మల్లేశం, నాయకులు మధు, దళిత సంఘాల నాయకులు అనంతయ్య, నాగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు మహేష్ పాల్గొన్నారు.

కుల వివక్షను రూపుమాపాలి

నవ తెలంగాణ మెదక్ టౌన్

సామాజిక న్యాయం కోసం, కుల వివక్ష పోవాలని కోరుతూ హవేలీఘనపూర్ నుంచి మెదక్ కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నేటికీ కుల వివక్ష ఏదో ఒక రూపంలో కొనసాగుతోందన్నారు. పట్టణ ప్రాంతంలో కులం పేరు అడగనిదే ఇల్లు అద్దెకు ఇచ్చే పరిస్థితి లేదని మండిపడ్డారు. దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడానికి నిరకరిస్తున్నారుని, పెళ్లిళ్ల, శుభకార్యాలలో భోజనాలకు అన్నింటా వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారన్నారు. దళితులందర్నీ దూరంగా కూర్చోబెట్టి భోజనాలు వడ్డిస్తున్నారన్నారు. కొన్ని గ్రామాలలో దేవాలయాల ప్రవేశం అనుమతించడం లేదన్నారు. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించే సందర్భంలో అగ్రవర్ణాలు అడ్డు తగులుతున్నారని వాపోయారు. కౌడిపల్లి మండలం తునికి గ్రామంలో బీసీ కులానికి చెందిన వ్యక్తి క్రైస్తవ ప్రార్థన చేయించుకుంటే దళిత దేవుడి ప్రార్థన ఊళ్లో చేయొద్దని దళితులపై దాడి చేసిన ఘటన జిల్లాలో ఉందన్నారు. పెద్దశంకరంపేట మండలం బూరుగుపల్లి, నర్సాపూర్ మండలం గ్రామల్లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు సందర్భంగా అగ్రవర్ణాలు సీరియస్‌గా అడ్డు తగిలిన ఘటనాలు జిల్లాలో ఉన్నాయని తెలిపారు. రేగోడు మండలం కొండాపూర్ గ్రామంలో మొహరం పండుగలో పాల్గొనవద్దని దళితులపై దాడి చేసిన ఘటన ఉందన్నారు. ఈ రకంగా జిల్లాలో ఏదో ఒక రకంగా దళితులపై కుల వివక్ష దాడులు కొనసాగుతూనే ఉన్నాయని వాపోయారు. అనేక గ్రామాలలో మధ్యాహ్న భోజన పథకంలో దళితులు వండితే అగ్రవర్ణాల పిల్లలు తినరాదని వంట చేయడం లేదన్నారు. జిల్లాలో సామాజిక న్యాయం కాపాడుకునేందుకు కుల వివక్ష రూపుమాపేందుకు ఈ క్రింది నిర్దిష్ట చర్యలు తీసుకోవాలనారు. జస్టిస్ పున్నయ్య సిఫారసుల ప్రకారం ప్రతి నెల ఒక గ్రామంలో ఎంపీడీవో, తాసిల్దార్, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ తో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్ రెడ్డి, బసవరజ్, ఉపాధ్యక్షులు మల్లేశం, నాగరాజు, కోశాధికారి నర్సమ్మ, నాయకులు మెహనుద్దిన్ చౌకత్ హాలీ, ప్రవీణ్ సంతోష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.





లౌకిక విలువలను కాపాడుకుందాం

నవతెలంగాణ హవేలీ ఘనపూర్

రాజ్యాంగంలోని లౌకిక విలువలను, సామాజిక న్యాయం కాపాడుకుందాం అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. గురువారం హవేలీ ఘనపూర్ మండలంలో 10కే పాదయాత్ర ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో సామాజిక భద్రత రోజురోజుకు లేకుండా పోతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ విలువలు దిగజారే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కులవివక్ష కొనసాగుతోందన్నారు. మెదక్ పట్టణంలో కూడా రూములు అద్దెకు తీసుకుందామన్నా.. ఏ కులమని అడుగుతున్నారని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో కులం పేరుతో కుల దుహంకర హత్యలు కొనసాగుతున్నాయన్నారు. జరుగుతున్న పరిణామాలను పాలకులు సరిచేయాలన్నారు. సామాజిక న్యాయం కోసం సీఐటీయూ మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కోశాధికారి కే.నర్సమ్మ నాగరాజు, సంతోష్, ప్రవీణ్, శౌకథ్, లచ్చాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ పెద్దపీట

మహారాష్ట్ర రైతు బృందం కితాబ్

నవతెలంగాణ- గజ్వేల్

అన్ని వర్గాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మహారాష్ట్ర రైతు బృందం మాణిక్ కదం, పవన్ కరూర్, నానా బచావ్, వైభవ్ దేశ్ ముక్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని వేజ్ నాన్వెజ్ మార్కెట్‌తో పాటు వైకుంఠధామమును, మిషన్ భగీరథ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలను మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. మహారాష్ట్రలో సైతం ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు కావాలని తామంతా కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. ఇంటింటికి గోదావరి, కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మాణం గొప్ప విషయం అన్నారు. ప్రజా సంక్షేమం తో ముందుకు వెళ్తున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను మహారాష్ట్ర బృందం కు చూపించినట్లు ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ భారత రాష్ట్ర సమితి గా మారి మహారాష్ట్రలో అనేకమంది మాజీ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నట్లు చెప్పారు.

మర్కుక్ లో మహారాష్ట్ర రైతుల బృందం పర్యటన

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండల కేంద్రంలో ఉన్న కోండ పోశమ్మ ప్రాజెక్టు ను మహారాష్ట్ర రైతులు, లాయర్లు ,ప్రజాప్రతినిధులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ,మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ ల ఆధ్వర్యంలో మర్కుక్ మండల అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర రైతుల బృందం మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి బాగుందని,సిఎం కెసిఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావటం అభినందనీయమన్నారు. బృందం సభ్యులు మాణిక్ కదం, పవన్ కరోర్,నాన బాచావ్,వైభవ్ దేశ్ ముఖ్, తదితరులున్నారు.



మల్లన్నసాగర్ పరిశీలించిన మహారాష్ట్ర ప్రతినిధులు బృందం

నవతెలంగాణ-తొగుట

ఇంతటి భారీ ప్రాజెక్టును రికార్డు సమయంలో నిర్మాణం పూర్తి చేయడం గొప్ప విషయం అని మహారాష్ట్ర రైతుల బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. గురువారం తెలంగాణ రాష్ట్రంలో అభివృ ద్ధి చేసిన నీటిపారుదల వ్యవస్థపై అధ్యయనంలో భాగంగా ఈరోజు మహారాష్ట్రకు చెందిన 33 మంది ప్రతినిధుల బృందం మల్లన్నసాగర్ ప్రాజెక్టును సందర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టు విశేషాలు, గోదా వరి నది నుంచి నీటిని ఎత్తిపోసేందుకు నిర్మించిన వరుస లిఫ్టుల గురించి ప్రాజెక్టు ఇంజినీర్లు మహా రాష్ట్ర బృందానికి వివరించారు. అలాగే తెలంగాణ లోని ఆయకట్టుతో పాటు రాష్ట్రంలో భూగర్భ జలా ల మట్టం పెరగడానికి కారణమైన గోదావరి నీటితో కూడిన ట్యాంకుల గురించి వివరించారు.ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న పలు అంశాలను వారికి తెలిపా రు.అనంతరం రైతు ప్రతినిధులు మాట్లాడుతూ ఇంతటి భారీ ప్రాజెక్టును ఈ రికార్డు సమయంలో పూర్తి చేయడం సవాలుతో కూడుకున్న పని దీని కోసం, ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందనియం అన్నారు.ఇది తెలంగాణ రాష్ట్ర గొప్ప విజయమని రైతుల బృందం హర్షం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర పక్క నుండి గోదావరి నది పక్కనే ప్రవహిస్తున్న ప్పటికీ వ్యవసాయానికి, తాగడానికి నీటి సౌకర్యం లేని గ్రామాలు మహారాష్ట్ర లో ఇప్పటికి ఉన్నాయ ని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రకమైన లిఫ్ట్ స్కీమ్‌లు చాలా ఉపయోగకరంగా ఉంటాయ ని,అలాంటి ప్రాంతాల్లో కూడా వీటి నిర్మాణం చేపట్టాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.





రైతు సమస్యలపై పోరాటం



నవ తెలంగాణ-కొండపాక

రైతు సమస్యలపై పోరాటం చేస్తామని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కనకాచారి అన్నారు. గురువారం కొండపాక మండల పరిధిలోని రవీంద్ర నగర్ ఎక్స్ రోడ్డు వద్ద ఏఐకేఎస్ 88 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటం జరుగుతున్న సందర్భంలోనే ఏఐకేఎస్ రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందన్నారు ఏఐకేఎస్ ఎప్పటికీ రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రంజిత్ రాములు సత్తయ్య రాజు విక్కీ తదితరులు పాల్గొన్నారు

పోరాడి సాధించుకున్న ఇసుక కూలి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఇసుక కార్మికులు పోరాడి రేట్లు పెంచుకున్నారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. ఇసుక లోడింగ్ అన్లోడింగ్ కార్మికులు నర్సాపూర్ చౌరస్తాలోని ఇసుక అడ్డా వద్ద తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గురువారం సమ్మె నిర్వహించారు. ఇసుక లారీ యజమానులకు ఇసుక లోడింగ్ లోడింగ్ కార్మికులకి మధ్యల పరస్పర ఒప్పందం కుదిరిందన్నారు. గతంలో పెంచుకున్న రేట్లకంటే ఒక టన్నుకు అదనంగా రూ.పది పెంచుకోవడం జరిగిందన్నారు. క్రాసింగ్ అన్లోడింగ్ రూ.70 ఉండగా రూ.80 పెంచుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వల్లెపు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి కోడిదల వెంకటేష్, ఉపాధ్యక్షురాలు సుజాత, నరసింహులు, సహాయ కార్యదర్శి కనుకయ్య, చిరంజీవి, కోశాధికారి చంద్రకళ కార్మికులు పాల్గొన్నారు.

పార్లమెంటులో పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు యాదవ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

రైతు పండించే పంటలకు పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలభారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయ ఆవరణలో పతాకాన్ని యాదవ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత కిసాన్ సభది చారిత్రాత్మక పోరాటమని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్రానికి పూర్వమే ఏర్పడిందని పేర్కొన్నారు. ఒకపక్క స్వాతంత్ర ఉద్యమం మరో పక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందని గోదారి, పెరిలేకర్, ఆదివాసి పోరాటం, ఉన్నప్ప, వాయిలార్, తేబాగో పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని కొనియాడారు. ఓ పక్క రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే స్వాతంత్ర పోరాటంలోనూ వీరోచితంగా పోరాడిందని,నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. అనేక రకాలుగా రైతాంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభలో ప్రజలు విస్తృతంగా చేరి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా వేలాది మంది రైతులు పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. 13 నెలల పాటు ఢిల్లీలో జరిగిన పోరాటం సందర్భంగా సుమారు 760 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, అయినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. మద్దతు ధర చట్టం చేస్తామని లిఖితపూర్వక లేఖ ద్వారా హామీ ఇచ్చి సంవత్సరం గడిచిన ఆ హామీని నెరవేర్చక పోగా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. రైతులను, పేదలను, కార్మికులను భూములకు దూరం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. కార్పోరేట్ వ్యక్తులకు, భూస్వాములకు, ధనవంతులకు సహకారం చేసే విధంగా సంపదను దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు, అమరవీరుల ఆశయాల కనుగుణంగా ఏ ఐ కే ఎస్ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం పట్టణ అధ్యక్షులు ఆముదాల నర్సిరెడ్డి,నాయకులు బియ్యు సిద్దులు,బోయిని మల్లేశం, ఇప్పకాయల రాములు, ముస్త్యాల ప్రభాకర్, బావాండ్ల పల్లి రమ, బండకింది అరుణ్,శ్రీనివాస్, నరేష్,సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదానికి గురైన కార్మికుడికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం
బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైస్సార్ కాలనీలో నివాసం ఉంటున్న అప్పలరాజు అనే కార్మికుడు పరిశ్రమలో పనిచేసి ఇంటికి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అతని కాలు విరిగింది. దీంతో వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడన్న విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం అప్పలరాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశాడు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ. రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, బి. రాజు, బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహనతోనే గుండెపోటు నివారణ



నవతెలంగాణ-న్యాల్‌కల్
మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బందికి గుండెపోటుపై అవగాహన కల్పించారు. గుండెపోటు ట్రైనింగ్ ఆఫీసర్ నవనీత్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ అంజమ్మ, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ డాక్టర్లు నవనీత్, సుపెన్ చక్రవర్తి, శ్వేత ప్రియ, మొగులయ్య, సర్పంచ్ల ఫోరం వైస్ ప్రెసిడెంట్ మెటల్ కుంట పీటర్ రాజు, చంద్రన్న, స్వరూప నరసింహారెడ్డి, పంచాయతీ సెక్రటరీలు రవీందర్, నాగభూషణం, కృష్ణ ప్రతాప్‌రెడ్డి, సంతోష్ ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్
జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ ఎంపిపి అంజమ్మకు గురువారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులుగా అరుణజ్యోతి, కోశాధికారిగా మల్లేష్, లక్ష్మి జనరల్ సెక్రెటరీగా నర్సింలును ఎన్నుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఎంపీపీ అంజమ్మ, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, రవీందర్, నాగభూషణం, కృష్ణ ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్, ఈశ్వర్, చరణ్‌రాజ్ ఉన్నారు.

నంది అవార్డు గ్రహీత జగదీశ్వర్ స్వామికి ఘన సన్మానం



నవతెలంగాణ - పటాన్ చెరు
మండలంలోని రుద్రారం శివారులో గల స్వయంభుగా వెలిసిన శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దేవస్థానం అర్చకులు జగదీశ్వర్ స్వామికి ఉగాది నంది అవార్డు పురస్కరించుకొని గురువారం మండలంలోని రుద్రారం గణేష్ దేవాలయంలో దేవదాయ శాఖ దేవదాయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ శివరాజ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి ఆలయంలో అర్చకులు జగదీశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలయ సిబ్బంది అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి మే 14 వరకు బీజేపీకో హటావో.. దేశ్కో బచావో



నవతెలంగాణ-సంగారెడ్డి
దేశంలో మోడీ సర్కార్ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా బీజేపీకో హటావో దేశ్కో బచావో పేరిట ఈ నెల 14 నుంచి మే 14వ తేదీ వరకు ఇంటింటికి సిపిఐ వాల్ పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్, ఎంఎ రెహమాన్ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే మతం అంటున్న బీజేపీ ఒకే దేశం ఒకే కులం అని ఎందుకు అనదని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క కార్యక్రమాన్ని కూడా తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు బి అనురాధ పట్టణ సహాయ కార్యదర్శి వరలత హమీద్ హమీద్, సురక్షణ, కృష్ణ, భూమయ్య, శంకరయ్య, శాంతమ్మ యాదమ్మ నరసమ్మ, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం
బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో కృష్ణ అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అంత్యక్రియలకు జీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సందీప్, దీనానాథ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ -సదాశివపేట
రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో సర్పంచ్ లక్ష్మారెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింత సాయి, ఎంపీపీ తోంట యాదమ్మ కృష్ణ, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ఎంపీటీసీ సునీత సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల సుధీర్ రెడ్డి, చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మండల్ కో ఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, నాయకులు చోటు, సురేష్, అక్రమ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉజ్జీవ కూటముల జాతరకు సిద్ధం



నవ తెలంగాణ-న్యాల్‌కల్
హద్నూర్ శివారులో 23వ మెథడిస్ట్ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నాయి. నిర్వాహకులు స్వామి దాస్, నర్సింలు జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 14, 15, 16లలో హద్నూర్ సర్క్యూట్ పాస్టర్ రాజా రావ్ ఆధ్వర్యంలో జాతర కొనసాగుతుంది.

రెండోవిడత గొర్రెల పంపిణీని వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్





నవతెలంగాణ-సంగారెడ్డి
జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీకి అవసరమైన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకు అనుసరించాల్సిన విధి విధానాలు, అత్యవసరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కలెక్టర్ సంబంధిత అధికారులు, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో రెండో విడత క్రింద 10,331 మంది లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ పథకం అమలు చేయాల్సి ఉందన్నారు. దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, జిల్లాలో గొర్రెల పంపిణీ అమలు జరిగేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పశు వైద్యాధికారులు తన పరిధిలోని గ్రామాలలో గొర్రెల పెంపకందారులు, సహకార సంఘ సభ్యులు, లబ్దిదారుల సమావేశాలు ఏర్పాటు చేసి, గొర్రెల పంపిణీ అమలు విధి విధానాల గురించి అవగాహన కల్పించాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘ అధ్యక్ష, కార్యదర్శులతో, సంబంధిత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సమావేశం ఏర్పాటు చేసి, అన్ని విషయాలను చర్చించాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుని వాటా ధనం ఇంకా చెల్లించని వారి నుండి వాటా ధనం సేకరించాలన్నారు. నియోజక వర్గ ప్రత్యేక అధికారులు వెటర్నరీ సర్జన్లతో సమీక్షించాలని సూచించారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం ఎంపికైన లబ్దిదారుల జాబితాలో చనిపోయిన వారిని గుర్తించాలని, వారిస్థానంలో వారి నామినీలకు యూనిట్ అందించేలా, నామినీలను ఎంపిక చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, పశు సంవర్ధక శాఖ జేడి వసంతకుమారి, అసిస్టెంట్ డైరెక్టర్లు,నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,రెవెన్యూ డివిజన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - పటాన్ చెరు
గొల్ల, కురుమల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా 75 శాతం సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండో విడత గొర్రెల పంపిణీ అంశం పైన గొర్రె కాపర్ల సహకార సంఘం. పశుసంవర్ధక శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ నెలాఖరు లోపు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో మొత్తం 1509 మంది లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒక యూనిట్ ఖర్చు రూ.ఒక లక్ష 75 వేలు, లబ్దిదారుడు రూ.43,750 చెల్లిస్తే ప్రభుత్వం రూ.ఒక లక్ష 31 వేల సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు చాలా తక్కువ మంది లబ్దిదారులు డీడీలు చెల్లించారని, త్వరితగతిన మిగిలిన సభ్యులు చెల్లించేలా సహకార సంఘం అధ్యక్షులు కృషి చేయాలని కోరారు. ఈ నెల 19 న పటాన్ చెరు శివారులోని గాయత్రి గార్డెన్స్ లో సభ్యులందరితో కలిసి నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభ్యున్నతి సాధించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వెటర్నరీ విభాగం ఏడి అన్సారీ, ఎంపీడీవోలు, సహకార సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ జహీరాబాద్
నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణం బావేశ్వర్ స్ట్రీట్‌కి చెందిన టి అనితకు మంజూరైన రూ.60 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బాబి, బాలు, మిథున్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ



నవ తెలంగాణ జిన్నారం
జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14 శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నేత చిట్కుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు జిన్నారం మండల ఎన్.ఎం.ఆర్ యువసేన ప్రతినిధి గడ్డపోతారం నారబోయిన శ్రీనివాస్, ఊట్ల సుంకర మహేష్ లు తెలిపారు. ప్రముఖ గాయనీ గాయకులు మధుప్రియ, మానుకోట ప్రసాద్, సందీప్ గౌడ్ హాజరవుతున్నట్లు వివరించారు. ఉదయం తొమ్మిది గంటలకు కొడకంచి నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై మండల కేంద్రమైన జిన్నారం లో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను నిర్వహించి రాళ్లకత్వ వరకు ర్యాలీ కొనసాగుతుందన్నారు. నీలం మధు ముదిరాజ్ యువ సేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించి తలపెట్టిన ఈ కార్యక్రమానికి అన్ని సంఘాల, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు గురువారం విజ్ఞప్తి చేశారు.

గొర్రెలకు వద్దు.. నగదు బదిలీ చేయాలి



నవతెలంగాణ మెదక్‌డెస్క్
ప్రభుత్వం గొర్రెలకు బదులుగా లబ్దిదారుల ఖాతాలోకి నగదు బదిలి చేయాలని కురుమ సంఘం మండల అధ్యక్షులు హుల్గొండ, లోండె నర్సింలు అన్నారు. గురువారం వారు కంగ్టిలో విలేకరులతో మాట్లాడుతూ కర్నాటక, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల నుండి తెచ్చి పంపిణీ చేయడంతో అవి ఇక్కడి వాతారణానికి తట్టుకోక చనిపోతున్నాయని అన్నారు. దీంతో గొర్రెలకాపరులు నష్టపోతున్నారని తెలిపారు. డాక్టర్లు దళారులతో కుమ్మక్కై లబ్దిదారులను మోసం చేస్తున్నారన్నారు. బుధవారం మండల కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సంఘం మండల అధ్యక్షుడిని పిలవలేదన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ -సదాశివపేట
సదాశివపేట మండల ఇశితబాద్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రాములు, జిల్లా నాయకుడు చింతా సాయిలతో కలిసి ఎంపీపీ తోంట యాదమ్మ కృష్ణ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, మండల సెల్ అధ్యక్షుడు సుధాకర్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు సలావుద్దీన్, యువ నాయకుడు నరేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తుల్జాభవానీ మహోత్సవాలు ప్రారంభం

నవ తెలంగాణ పుల్కల్
మండల పరిధిలోని పెద్దారెడ్డి పేట గ్రామంలో గల తుల్జా భవానీ మాత 30వ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. మహోత్సవాలకు పుల్కల్ మండల ప్రజలే కాకుండా ఇతర మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం
బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్‌కు చెందిన ప్రసాద్ హత్యకు గురరికావడంతో స్థానిక ఆరో వార్డు కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత గుండ్ల మహేందర్ రెడ్డి స్పందించి బొల్లారంలోని సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ పరిశ్రమ వారితో మాట్లాడి ప్రసాద్ తండ్రి బాలరాజుకి కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా రూ.40 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ బీఆర్కే రాజు కి, సిబ్బందికి, కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డికి, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

గణేష్‌గడ్డ సిద్ధి గణపతి హుండీ లెక్కింపు



నవతెలంగాణ - పటాన్ చెరు
పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో స్వయంభుగా వెలసిన సిద్ధి గణపతి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శివరాజు సమక్షంలో నిర్వహించారు. సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 107 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.23,57,898 భక్తులు కానుకల రూపంలో వచ్చినట్లు ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, జగదీశ్వర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు వై నరోత్తం హాజరు



నవతెలంగాణ జహీరాబాద్
జహీరాబాద్ పట్టణంలోని పండ్ల మార్కెట్‌లో ఫ్రూట్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ షరీఫ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు టీపీసీసీ నాయకులు వై.నరోత్తం హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మహ్మద్ యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, మహ్మద్ షరీఫ్, యూసుఫ్, హకం అలీ, మహమ్మద్ అయ్యో బ్, భాషా, మహమ్మద్ ఖాజామీయా, సద్రుద్దీన్ గౌరీ పాత్రికేయులు రాజన్నదవు లయ్య టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ- కొండాపూర్
మండల పరిధిలోని హరిదాస్పూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ షఫీ గురువారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉప సర్పంచ్ కరణ్ సింగ్, వార్డ్ మెంబర్లు సుభాష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, సుభాష్, దస్లి, విలేజ్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

కిష్టయ్య కుటుంబానికి మంత్రి భరోసా



నవతెలంగాణ- జోగిపేట
తొలి, మలి దశ ఉద్యమ నేత, దివంగత నేత పులుగు కిష్టయ్య కుటుంబానికి మంత్రి హరీష్‌రావు భరోసానిచ్చారు. అందోల్-జోగిపేట మున్సిపాలిటీ లో పర్యటించిన ఆయన బుధవారం రాత్రి జోగిపేట లోని ఉద్యమకారుడు కిష్టయ్య నివాసానికి చేరుకున్నారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కిష్టయ్య సభ్యులను పరామర్శించారు. కిష్టయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరు అధైర్య పడొద్దని, పార్టీ అండగా ఉంటుందని, నేనున్నానంటూ భరోసానిచ్చారు. ఆయన వెంట ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మఠం భిక్షపతి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ తో పాటు ఉన్నారు.

శాఖ గ్రంథాలయం పరిశీలన

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ పట్లోళ్ళ నరహరిరెడ్డి



నవతెలంగాణ - ఝరాసంగం
సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పట్లోళ్ళ నరహరి రెడ్డి ఝరాసంగం శాఖా గ్రంథాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పాఠకులకు అందుతున్న సేవలు, వాటిని మరింత విస్తరించాలని సూచించారు. పుస్తకాల కొరత లేకుండా ఆన్ డిమాండ్ పుస్తకాలు సరఫరా చేస్తున్న విషయం పాఠకుల అవసరార్థం వినియోగంలో తెస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువకులకు మండల స్థాయి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయి అని ఈ సేవలను వినియోగించుకోవాలని, ప్రస్తుత పోటీ పరీక్షల కోసం పుస్తకాలు సరఫరా చేస్తున్నామని విద్యార్థులు వీటిని సద్వినియోగ పర్చుకోవాలని పేర్కొన్నారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కువ మంది పుస్తక ప్రేమికులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రంథాలయాల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుపుతున్నామని చైతన్య వంతులైన విద్యార్థులు ఇలాంటి సేవలను అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీశ్వర్, సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం
తెలంగాణ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం జి.ఎం.ఆర్ కన్వెన్షన్ లో స్థానిక ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మెదక్ ఎం.పీ కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్ మునీర్, పార్టీ నాయకులు వెంకటయ్య , చక్రపాణి (బొల్లారం మున్సిపాలిటీ బి.సి. సెల్ అధ్యక్షులు), కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నవ తెలంగాణ-నారాయణఖేడ్
అంబేద్కర్ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం ఖేడ్ మండలంలోని ఆకుల లింగాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్,ఎంపీటీసీ కృష్ణ, సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ అంజయ్య గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, నర్సింలు, కె వి పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటరీ నర్సింలు, గణపతి, నర్సిలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు విఠల్ పాల్గొన్నారు.

ఘనంగా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్
ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరై శివకుమార్ తో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ పార్టీ నాయకులు ఎక్కడ ఏ కార్యక్రమాలు చేసున్నో వారి వెంట ఉండి అన్ని విధాల సహకరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మహంకాళి శుభాష్ ,అల్లాడి నర్సింలు, మురళీకృష్ణ గౌడ్, ముత్యాల చందు, గుండప్ప యాదవ్ ,వెంకటేశం ,నరసింహులు, నారాయణ ,రాజు ,రాములు, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దామోదర్ పై మంత్రి హరీష్ రావు ఆరోపణలు అవాస్తవం

- సింగూరు జలాలు దామోదర్ పుణ్యమే
- దుబాయ్ లో ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారా...
- జోగిపేట 17 వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు



నవతెలంగాణ జోగిపేట
మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహపై మంత్రి హరీష్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని అందోల్ జోగిపేట 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగూరు జలాలు అందోల్ ప్రజలకు అందించింది టీఆర్ ఎస్ ప్రభుత్వమే అని, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ చేసింది ఏమి లేదని బుధవారం అందోల్‌లో జరిగిన బీఆర్ ఎస్ సమావేశంలో మంత్రి హరీష్‌రావు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2003 సంవత్సరంలో సింగూరు జలాల కోసం 102 రోజులపాటు దీక్ష చేసి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 120 కోట్లు మంజూరు చేయించి సింగూరు జిల్లాలను కాలుల ద్వారా అందోల్, పుల్కల్ మండలాలకు సాగుకు తాగుకు అందించారని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అందోల్ అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో దామోదర్ దగ్గరికి వచ్చి సిద్దిపేటకు నిధులు మంజూరు చేయించుకు పోయిన విషయం మర్చిపోయారా అని గుర్తు చేశారు. అప్పట్లో దామోదర్ సింగూరు జలాలను విడుదల చేసిన వీడియోను విలేకరులకు చూపించారు. అందోల్ జోగిపేట మున్సిపాలిటీని బొమ్మరిల్లు లాగా తీర్చిదిద్దుతామని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు మాట ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి పురోగతి చేయలేకపోయారని ఆరోపించారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడుతుందని, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు అన్నారు. మున్సిపాలిటీలో 2వ టిఆర్ఎస్ కౌన్సిలర్ ఇంట్లో ఇద్దరికీ, పదవ వార్డు కౌన్సిలర్ కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎట్లా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, డాకూరి శ్రీనివాస్, శరత్ బాబు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పిన మాటల్లో ఎలాంటి నిజం లేదన్నారు. అందోలులో డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో దుబాయ్ లో నివాసం ఉంటున్న వారిని ఎలా ఎంపిక చేస్తారని వారు ప్రశ్నించారు. నిరుపేదలను పక్కనపెట్టి సంపన్నులకు ఇండ్లు కట్టబెట్టారని, దీనిపై పూర్తి విచారణ చేసి నిజమైన అర్హులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అర్హులకు ఇవ్వాలని కోర్టు ఆర్డర్ ఉన్న అధికారులు కాలయాపన చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లంచాలు తీసుకొని టిఆర్ఎస్ కౌన్సిలర్లు ఇప్పించారని తమ వద్ద ఆధారాలు ఉన్నాయని వారు స్పష్టం చేశారు. మా నాయకుని పై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు రంగ సురేష్, హరికృష్ణ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ రాములు, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, రామకృష్ణ, మధు, ఉల్వల రాజు, రాజశేఖర్, భాస్కర్, యాదయ్య, వీరేశం, అనిల్, మురళి, నాగరాజు, జగ్గు, చోటు, అంజి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ నుంచి దుర్గయ్య సస్పెండ్

సీపీఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్

నవతెలంగాణ-నర్సాపూర్



సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా వ్యవహరిస్తున్న నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయిపల్లి గ్రామానికి చెందిన జాజాల దుర్గయ్యను సీపీఐ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఖాలేక్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో దుర్గయ్యను సస్పెండ్ చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ధర్మారం భూముల్లో పేద ప్రజల పక్షాన నిలబడకుండా దుర్గయ్య డబ్బులకు అమ్ముడుపోయి పేద ప్రజలకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నాడన్నారు. అదేవిధంగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున దుర్గయ్యను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటినుంచి దుర్గయ్యకు సీపీఐ పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్, రాజు నాయక్, శేఖర్, విజయలక్ష్మి ,తదితరులు ఉన్నారు.

కాన్స్టిట్యూషనల్ ర్యాలీని విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-నిజాంపేట



టీఎస్‌సీపీఎస్ఈయూ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న మెదక్‌లో ఆదివారం నిర్వహించబోయే కాన్స్టిట్యూషనల్ ర్యాలీని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా టీఎస్‌సీపీఎస్ ఈయూ అధ్యక్షులు బి ఎల్లయ్య కోరారు. ఒక ఉద్యోగి తన జీవితకాలం మొత్తం ప్రభుత్వానికి సేవ చేసిన తర్వాత రిటైర్డ్ అయిన తర్వాత అవసాన దశలో ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి ఇతరుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి శోచనీయమన్నారు. పెన్షన్ ఉద్యోగి హక్కు అని యాజమాన్యాలు వేసే బిక్ష కాదన్నారు. పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు, కాబట్టి సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగరిక, రజని, మన్మథ, బాలకిషన్, సంధ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వాహనాల వేలం పాట

నవతెలంగాణ-మెదక్ రూరల్



జిల్లా ఎస్.పి. ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు మెదక్, అవుసులపల్లిలోని జిల్లా నూతన పోలీస్ ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో గుర్తించిన వాహనాలకు వేలం పాట నిర్వహించారు. ఈ బహిరంగ వేలం పాటలో 35 మంది పాల్గొన్నారని, ఈ వాహనాలు వ్యక్తిగత వాడుకకు నిషేదమని కాని వాటి యొక్క విడి భాగాల పనితనం మెరుగుగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో తూప్రాన్ డి.ఎస్.పి. .యాదగిరి రెడ్డి, ఆ.ర్.డి.ఎస్.పి.శ్రీనివాస్ , మెదక్ రూరల్ సి.ఐ .విజయ్ నర్సాపూర్, సి.ఐ.షేక్ లాల్ మదర్, ఆర్.ఐ.లు .అచ్యుత రావు ఆర్.ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మ తల్లి వ్యాధితో గొర్రెల మృత్యువాత

నవతెలంగాణ-హవెలిఘనపూర్



అమ్మ తల్లి వ్యాధితో గొర్రెలు మృతి చెందుతున్నా పశువైద్యాధికారులు సకాలంలో స్పందించకపోవడంతో గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన కురుమ లింగయ్య, బీరప్పల గొర్రెలు గత వారం రోజుల నుంచి అమ్మ తల్లి వ్యాధితో మృత్యువాత పడడంతో అధికారులకు సమాచారం అందజేసినా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ తల్లి వ్యాధికి టీకాలు సకాలంలో వేసి మూగజీవాలను కాపాడాలని లబ్ధిదారులు కోరారు. ఈ విషయమై మండల పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్ వివరణ కోరగా బూరుగుపల్లి గ్రామంలో అమ్మ తల్లి వ్యాధితో గొర్రెలు మృతి చెందుతున్నాయని, గొర్రెలకు టీకాలు, మందులు వేయడం జరిగిందని తెలిపారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా యువజన సంఘాల నాయకులు

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రం నుంచి మండలంలోని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి మద్దతుగా గురువారం ఏకగ్రీవంగా మద్దతూ తెలుపుతూ భారీ కాన్వాయితో ఎమ్మెల్యే నివాసానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో పద్మాదేవేందర్ రెడ్డిని మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా 50 వేల మెజార్టీతో గెలిపించుకోవడానికి యువత సైనికుల్లా పోరాడుతామన్నారు. ప్రతిపక్ష నాయకులారా పార్టీలో ఉన్న కోవర్టులారా కదిలింది పద్మక్క సైన్యం, పద్మక్కను విమర్శిస్తే ఊరుకునేది లేదని. రాబోయే ఎన్నికలలో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా వందకు వందశాతం ఉంటారన్నారు. మెదక్ నియోజకవర్గ యువత నిజాంపేట మండల యువత ప్రత్యక్షంగా పరోక్షంగా ఎప్పుడు తోడుగా నీడగా ఉంటూ పద్మక్కను బలపరుచుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట బీఆర్ఎస్ నాయకులు సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్, అరుణ్ కుమార్, వై వెంకటేశం, లక్ష్మణ్, మహేష్, ఆముద రాజు, మాజీ ఎంపిటిసి వెంకటస్వామి, రెడ్డిశెట్టి రవీందర్, రామా గౌడ్, శేఖర్, నగేష్, నాగరాజు, ప్రసాద్, రామ్ లక్ష్మణ్, మండల యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల బదిలీలు చేపట్టాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు

నవతెలంగాణ-మెదక్ టౌన్



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 10వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం యుటీఎఫ్ కార్యాలయం కేవలం కిషన్ భవన్ ముందు సంఘం పతాకావిష్కరణ గావించి, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీఎస్ యుటిఎఫ్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే పద్మారావు జెండావిష్కరించారు. సమావేశాన్ని ఉద్దేశించి పద్మారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రాబోయే వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు చాలా నష్టపోతున్నారన్నారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తన విచక్షణను ఉపయోగించి రాబోయే విద్యా సంవత్సరం పూర్తిస్థాయి ఏర్పాట్లతో విద్యారంగాన్ని ముందుకు తీసుకుపోయే బాధ్యత వహించాలని, అందుకోసం బదిలీలు పదోన్నతులు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు టీఎస్ యుటిఎఫ్ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం మడమ తిప్పని పోరాటం చేసిందన్నారు. అధికారులను ప్రభుత్వ పెద్దలను మెప్పించి అవసరమైతే ఉద్యమం ద్వారా ఒత్తిడి పెంచి ఎన్నో సమస్యల పరిష్కారానికి మార్గం చూపిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి, ముందుకు నడిపింది టీఎస్ యుటిఎఫ్ సంఘమేనని తెలిపారు. కలిసొచ్చే సంఘాలతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్‌పిసిని నిర్మించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్, శేఖర్, ఏసయ్య, హవేలీగణాపూర్ అధ్యక్షులు సీతల్ సింగ్, మెదక్ మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ముస్లింలకు పెద్దపీట

నవ తెలంగాణ నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముస్లింలకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని షాది ఖానా లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం మత పెద్ద వారి ఆచారం ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు .అనంతరం పట్టణంలోని ముస్లింలు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ఎంతో పవిత్రమైందని గుర్తు చేశారు. శాంతికి ప్రతీక రంజాన్ అని ప్రతి ఒక్కరూ రంజాన్ పండుగను సోదరా భావంతో జరుపుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు పహీమ్, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి ,నాయకులు మల్లేశం, రిజ్వాన్, మణిదీప్, అశోక్, ఆంజనేయులు గౌడ్ ,తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

– మాజీ మంత్రి బాబు మోహన్

నవతెలంగాణ జోగిపేట

తెలంగాణ సమాజాన్ని వివక్షతకు గురి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని మాజీ మంత్రి పి.బాబు మోహన్ అన్నారు. గురువారం అందోల్ గ్రామంలో పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ నియంత పాలన కొనసాగిస్తుందన్నారు. తెలంగాణలో బీసీలకు సముచిత న్యాయం జరగాలంటే డబుల్ ఇంజన్ సర్కారు రావాలని, తెలంగాణలో బిజెపికి ప్రజలు అవకాశం కల్పించాలని వారు కోరారు. దేశంలో ఓ బీసీల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. బిజెపి పార్టీలో పలువురు చేరారు. ఈనెల 14ల అంబేద్కర్ జయంతి సందర్భంగా అందోల్ లోని అంబేదర్ విగ్రహాన్ని పాలతో శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, సహాయ ఇన్చార్జ్ రామకృష్ణ, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి బద్దం మైపాల్ రెడ్డి, ఓబిసి సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గడిల శ్రీకాంత్ గౌడ్, అందోలు నియోజకవర్గ కన్వీనర్ ఉదయ్, జిల్లా నాయకులు జగన్నాథం, శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు నవీన్, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్య సాయి, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామాయంపేట



అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను గురువారం రామాయంపేట అగ్నిమాపక కార్యాలయంలో తహసిల్దార్ మన్నన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఇన్చార్జి రాజా వెంకటరెడ్డి, నేరెళ్ల నరేష్‌లు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. అగ్నిమాక వారోత్సవాల సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. అవగాహన కార్యక్రమాలకు ప్రజలు తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ స్వప్న, ఆర్ ఐ రాజు, ఫైర్ సిబ్బంది రాకేష్, నవీన్, నర్సాగౌడ్‌తో పాటు పలువురు ఉన్నారు.

రేషన్‌దారుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం

నవతెలంగాణ-మెదక్ టౌన్



బ్రతికుండగానే రేషన్ రాకుండా చేస్తున్న జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం జిల్లాలో రేషన్ దారులకు రేషన్ సరఫరా బాగానే జరిగిందన్నారు. ఈ మధ్య కాలంలోనే ప్రభుత్వ నుంచి వచ్చే రేషన్ బియ్యం రెండు నెలల నుంచి కొంతమందికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి బ్రతికుండగానే తనకు రేషన్ కార్డులో పేరు లేకుండా చేస్తున్నారన్నారు. అలాగే చనిపోయిన వారి పేర్లతో బ్రతికున్న వారి పేర్లు కూడా తీసేస్తూ వారికి వచ్చే బియ్యానికి కూడా జిల్లా అధికారులే రాకుండా చేస్తున్నారన్నారు. వెంటనే జిల్లా అధికారులు బతికున్న వారిపేర్లను మళ్లీ తిరిగి నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇలా బతికున్న వారిని చనిపోయినట్లు చేసి పేర్లు తీసేయడం సిగ్గు చేటన్నారు. తీసేసిన వారి పేర్లు నమోదు చేయకుంటే కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

నిజాంపేట మండలానికి 108 కావాలి

నవతెలంగాణ-నిజాంపేట



తెలంగాణ రాష్ట్రంలో ఏ ఆపద వచ్చినా ఆదుకోవడానికి 108 అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుంది. మెదక్ జిల్లా నిజాంపేట మండలం ఏర్పడి దాదాపు ఆరు సంవత్సరాలు దాటినప్పటికీ మండల కేంద్రానికి 108 అంబులెన్స్ కేటాయించకపోవడం శోచనీయమైన విషయం. నిజాంపేట మండలంలోని గ్రామాలు మారుమూల ప్రాంతాలకు బస్సులు లేక రోగులు, గర్భవతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు రాష్ట్రంలో 300 అంబులెన్సును విడుదల చేస్తున్నామని ప్రకటించడం జరిగింది. అందులో నిజాంపేట మండలం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు వెంటనే స్పందించి నిజాంపేట మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని నిజాంపేట మండల ప్రజలు వేడుకుంటున్నారు

నిజాంపేట నుంచి బయలుదేరిన రోహిత్ రావు అభిమానులు

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ గురువారం మైనంపల్లి రోహిత్ రావును కలవడానికి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు బయలుదేరి వెళ్లారు. ఎన్నో సంవత్సరాల నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను మైనంపల్లి రోహిత్ రావుకు వివరించడానికి వెళ్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలలో మైనంపల్లి రోహిత్ రావుకు మద్దతుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు జాలపోచయ్య, జాల శ్రీకాంత్, ఎమ్మార్పీఎస్ శ్రీనివాస్, తాడెం శ్రీకాంత్, బాలరాజు, రాజు గౌడ్, గణేష్ గౌడ్, పోచయ్య, మహేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బోదకాల వ్యాధిగ్రస్తులకు అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం బోదకాల వ్యాది బాధితులకు ఫైలేరియా నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలపై బోదకాలు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు, గ్రామంలో 50 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి అందిస్తున్న కిట్లను డాక్టర్ హరిప్రియ, జిల్లా మలేరియా అధికారి కుమారస్వామి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోదకాలు క్యూలెక్స్ దోమ కాటు వలన బోదకాలు వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి సోకకుండా గ్రామస్తులు దోమతెరలు వాడాలన్నారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని. బోదకాలు వ్యాధి సోకిన వారు తగు జాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు తెలిపిన సూచనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ లహరి రెడ్డి, ఏఎన్ఎం అనురాధ, ఆశా వర్కర్లు బండారి అనిత, లక్ష్మి, బాలమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

మెదక్ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-హవేలిఘనపూర్

టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఆపదలో అండగా ఉంటానని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం హవేలీ ఘనపూర్ మండలం గాజిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపు సత్తయ్య ఇటీవల ప్రమాదంలో మరణించాడు. అతడికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ. 2,00,000/- ఇన్సురెన్స్ చెక్కును బాధితుడి భార్య ఉప్పలపు యశోదకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు కొండత భరోసా అన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ ఒక్కటనన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాప సాయిలు, నాయకులు అరిగే. పోచయ్య, శ్రీను, బాలయ్య, అరిగే స్వామి, వెంకట్ రాములు పాల్గొన్నారు.

తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో 14 ఏప్రిల్ 2023 శుక్రవారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక టీఎన్జీవో భవన్‌లో కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రచయితల సంఘం మెదక్ అధ్యక్షులు కవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, శ్రోతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ- కొల్చారం

ముదిరాజ్ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన గడ్డమీది నర్సింలు, ఉపాధ్యక్షులుగా రంగంపేటకు చెందిన సార యాదగిరి, కొంగోడుకు చెందిన దగ్గు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొల్చారం గ్రామానికి చెందిన చింతల గారి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్సింలు మాట్లాడారు. మండలంలోని ముదిరాజ్‌లను ఐక్యం చేస్తూ, ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి, పురోగతికి, సంక్షేమానికి, సామాజిక, ఆర్థిక రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చడంలో తగిన రీతిలో, బాధ్యతాయుతంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయతతో ఐక్యత చాటుదాం

మెదక్ పట్టణంలో పలు కాలనీల్లో పోస్టర్ ఆవిష్కరణలు

28న మెదక్‌లో జరిగే రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ రూరల్

రెడ్డి ఆత్మీయ సమ్మేళనాలతో ఐక్యత చాటుతామని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ ఒంటరి రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని ఇందిరపూరి కాలనీ, నవాబుపేట, సాయినగర్ కాలనీ, మిస్త్రీ కాలనీలల్లో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా రెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 28న మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్‌లో మెదక్ జిల్లా సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టారని గుర్తుచేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో రెడ్డి కమ్యూనిటీ హాల్, పేద విద్యార్థుల కోసం రెడ్డి హాస్టల్ నిర్మాణం కోసం రెండెకరాల స్థలం కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యేను కోరామని, సానుకూలంగా స్పందించారన్నారు. రెడ్డి లలో సైతం ఎంతో మంది పేదలున్నారని, వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎంతో మంది పేద విద్యార్థులున్నారని, ఆర్థిక స్తోమత లేక ఉన్నత చదువులకు దూరమవుతున్నారని వాపోయారు. పార్టీలకతీతంగా ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో రెడ్డి సంఘాల ఐక్యకార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సాయి రెడ్డి ప్రతినిధులు ప్రభు రెడ్డి, భాగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,హన్మంత్ రెడ్డి,జైపాల్ రెడ్డి , అంజిరెడ్డి ,రాజేశ్వర్ రెడ్డి,నరేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్ పనులు మొదలు పెట్టడం విజయ్ కుమార్ విజయమే

దాదాపు 35 ఏళ్ల కల సహకారమవుతున్న వేళ

ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో దాదాపు నెల రోజుల క్రితం బస్టాండ్ కోసం మండల జెడ్పీటీసీ పందా విజయ్ కుమార్ భూమి పూజ చేశారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఏసీతో కూడిన బస్సు షెల్టర్ నిర్మిస్తానని తెలిపారు. అందుకు మైనంపల్లి రోహిత్ రావు సమ్మతి తెలుపగా త్వరలోనే నిజాంపేటలో ఏసీతో కూడిన బస్సు షెల్టర్ నిర్మిస్తానని తెలపడంతో వెంటనే గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి "రేకుల షెడ్డు వద్దు బిల్డింగే ముద్దు " అంటూ పద్మాదేవేందర్ రెడ్డి వర్గీయులు బుధవారం బస్టాండ్ పిల్లర్స్ కోసం పనులు మొదలుపెట్టారు. భూమి దానం చేసిన దాత పది లక్షల రూపాయలను కూడా విరాళంగా ప్రకటించడంతో పనులు చకచకా మొదలుపెట్టారు. ఈ విజయం మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్‌దేనంటూ జెడ్పీటీసీ వర్గీయులు స్పష్టం చేశారు. ఆరోజు బస్టాండ్ కోసం భూమి పూజ చేయకుంటే మాత్రం ఈ రోజు బస్టాండ్ పనులు మొదలు జరిగేవి కావని విజయ్ కుమార్ వర్గీయులు తెలిపారు. ఏది ఏమైనప్పటికి నిజాంపేట మండల ప్రజల చిరకాలకోరిక దాదాపుగా 35 సంవత్సరాల కోరిక అని, బస్టాండ్ కట్టడంతో ప్రజల కోరిక తీరబోతుందని మండల ప్రజలు సంతోషపడుతున్నారు. మండల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ఎందరికో ఉపాధి దొరుకుతుందని, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



చదువుతోనే సమాజంలో గుర్తింపు

మెదక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతల నర్సింలు

శ్రీ సరస్వతి కాన్వెంట్ హైస్కూల్‌లో ఘనంగా వీడ్కోలు సెలబ్రేషన్స్

నవతెలంగాణ-మెదక్ రూరల్

చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మెదక్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చింతల నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్‌లు తెలిపారు. గురువారం మెదక్ పట్టణంలోని శ్రీ సరస్వతి కాన్వెంట్ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తట్టుకొని నెగ్గాలంటే కష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థులకు ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోదిస్తారని పేర్కొన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లే కాకుండా మిగితా వాటిలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, విద్యా బోధన చేసిన టీచర్లకు, చదువుకున్న పాఠశాలకు పేరుప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా చింతల నర్సింలు ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కర్నె ప్రభాకర్, ప్రిన్సిపాల్ సుమిత్ర, డైరెక్టర్లు దత్తు శ్రీ విద్య స్కూల్ టీచర్లు పద్మలత, పోచయ్య, కుమార్, జమీల్, మౌనిక, శోబా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఎన్నో రంగాలలో ఇప్పటి తరానికి ఆదర్శప్రాయుడని బాలుర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం కళాశాల ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, ఎన్ఎస్ ఎస్. విభాగాల ఆధ్వర్యంలో డా. బి. ఆర్. అంబేద్కర్ 132వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కులనిర్మూలనకు, రాజ్యాంగ నిర్మాణానికి, సామాజిక మార్పులకు ఈ మూడు రంగాలలో చివరి వరకు కృషి చేశారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్నో రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత దేశానికి సరిపోయిన రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. కుల మతాలు లేని సమ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ కలగన్నారని, ఆ కలను సాకారం చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. చిన్న రాష్ట్రాలకు అనుకూలమని అందుకే రాజ్యాంగంలోని 3వ ఆర్టికల్‌లో మెజారిటీ లేకున్నా ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసే వెసులుబాటు కల్పించారన్నారు. అధికరణం వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు. అంతకు ముందు కళాశాల అధ్యాపకులంతా కలిసి డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతి రావు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారులు డా. ఎస్. రమేష్ బాబు, జి. విజయ భాస్కర్ రెడ్డి, డా. పెద్దిరాజు, అకడమిక్ కోఆర్డినేటర్ ఎం. బాలరాజు, సీనియర్ అధ్యాపకులు డా.వెల్దండి శ్రీధర్ మార్కండేయ, డా. కవిత, రాజు, లావణ్య, నవీన్, మంజుల, రజిత, స్వామి, సాయికృష్ణ, కైలాష్, రాజశేఖర్, లక్ష్మీనరసయ్య, శివ, శ్రీధర్, చందర్ నాయక్, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి సమాజం ముందుకు సాగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఏవిఎస్ రాజు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. సుమారు 60 మంది కవులు కవితా పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో సాహితి సంస్థల ప్రతినిధులు, కవులు ఐతా చంద్రయ్య, కె. అంజయ్య, అమ్మన చంద్రారెడ్డి, ఉండ్రాళ్ళ రాజేశం, కొండి మల్లారెడ్డి, పొన్నాల బాలయ్య, తైదల అంజయ్య, సిద్దెంకి యాదగిరి, ఎన్నవెళ్లి రాజమౌళి, వెంకటేశ్వర్లు, సురేందర్, శాంతకుమారి, యాదగిరి, శ్రీచరణ్ సాయిదాస్, బస్వ రాజ్ కుమార్, నర్సింహారెడ్డి, పరశురాములు, ఎడ్ల లక్ష్మి, నాగ లత, రామానుజ, బాల సరస్వతి, సువర్ణాదేవి, జ్యోతిరెడ్డి, యాదగిరి, సతీష్ కుమార్, ఉస్మాన్, శ్రీనివాస్, బిక్షపతి, మహేందర్, గ్రంథ పాలకులు తిరుపతి రెడ్డి, దాసరి రాజు, రాజు, ఆర్.శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- సిద్దిపేట

పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతోత్సవ వేడుకలను శుక్రవారం ఉదయం 9 గంటలకు ఘనంగా నిర్వహించుకుందామని నాయకులు సాకి ఆనంద్, గ్యాదరి రవీందర్, నాయిని చంద్రం, గ్యాదరి రామస్వామిలు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంత్రి హరీశ్ రావు, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జెడ్పీ చైర్ పర్సన్ రోజా రాధ కృష్ణ శర్మ మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు పాల్గొంటారని తెలిపారు. కౌన్సిలర్‌లు, ప్రజా ప్రతినిదులు, అధికారులు, జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దళిత సంఘాల నాయకులు, పెద్దలు, యువత, మహిళలు కులాలకతీతంగా పాల్గొనాలని కోరారు. చారిత్రాత్మకంగా దేశంలో ఎక్కడాలేని విధంగా అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకి దళిత సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తండ భూమయ్య, బత్తుల శ్రీనివాస్, ముత్యాల కనకయ్య, బయ్యారం ఇస్తారి, గ్యాదరి జగన్, కనక మల్లయ్య రాజ మల్లయ్య, బాలమల్లు, బాలనర్సు, మల్లేశం, పురోత్తం, శివరజం, రాజు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ జయంతి సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఐలేని శ్రీనివాస్ రెడ్డి కోరారు. మండలంలోని అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అంబేద్కర్, ప్రజా సంఘాల నాయకులు, యువత, మేదావులు పెద్ద సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

నవతెలంగాణ-చేర్యాల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బీజేఆర్ యువజన సంఘం నాయకులు అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో గురువారం బీజేఆర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఎస్ఎంసి చైర్మన్ కోతిదాసు ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆకునూరుతోపాటు రాంపురం, మాసిరెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఆకునూరులో శుక్రవారం జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ అధ్యక్షులు ఏరోల్ల కృష్ణ, ఉపాధ్యక్షులు కోతి విశ్వేస్, కరుణాకర్, శ్రీకాంత్, మహేందర్, పుల్లని వేణు, కిషోర్, రవి, బాల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత అంబెద్కర్ చిత్రం ఆవిష్కరణ

– ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం

నవతెలంగాణ-సిద్దిపేట



భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబెద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని గురువారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో "అంబెద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత" చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ ఆలోచనల రాజ్యాంగాన్ని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకోని అతడు చూపిన దారిలో నడచి భారతజాతి ఐక్యతకు, మానవజాతి శాంతికి సమగ్రాభివృద్ధికి అంకితమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, సాధిక్ మొహ్మద్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు .

బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడు

నవతెలంగాణ-దుబ్బాక



ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని 9వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో ఆయన మాట్లాడారు. కుల, వర్ణ వ్యవస్థ నిర్మూలన కోసం అంబేద్కర్ తీవ్రంగా శ్రమించారన్నారు. అంటరానితనం, అసమానతలు తొలగించాలని పోరాటం కొనసాగించారన్నారు. అగ్రవర్ణాల అరాచకాలను వ్యతిరేకిస్తూ అందరికీ సమాన న్యాయం కోసం పోరాడిన ధీరుడు అంబేద్కర్ అని కొనియాడారు. సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు.

రైతుల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యం

నవతెలంగాణ-మర్కుక్



ఆర్థిక అభివృద్ధి కోసం ఏకలవ్య ఫౌండేషన్ పనిచేస్తుందని ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ మిహిర్ కుమార్ పరియల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో శ్రీ కొండపోశమ్మ రైతుల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపోశమ్మ రైతుల ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ కాసుల కొండల్ రెడ్డి, మర్కుక్ మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సరైన సమయానికి సమకూర్చుకోవచ్చని తెలిపారు. రైతులే యజమానిగా, వాటాదారులు ఉంటే ఈ సంఘాలలో రైతుల ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాలు వారు ఎఫ్‌సిఒల ద్వారా వ్యవసాయానికి కావలసిన పనిముట్లు పరికరాలు పురుగు మందులు ఎరువులు విత్తనాలు తెచ్చుకుంటే ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సమగ్ర సస్యరక్షణ విధానాల ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. మండల పరిధిలో ఉన్న యువకులకు 35 సం.లోపు మహిళలు, పురుషులు) నైపుణ్యం పెంచి జీవనోపాధులను పెంచే దిశగా ప్రణాళికలు తయారు చేశామన్నారు.. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు మిహిర్ కుమార్ పరియల్, ఏకలవ్య ఫౌండేషన్ - వైస్ చైర్మెన్ మధుకర్, ఏకలవ్య ఫౌండేషన్ సీఈవో, సర్పంచులు లక్ష్మీ రాములు గౌడ్, సభ్యులు సుదర్శన్ గౌడ్, మల్లేశం, ఆరు మండలాల నాగపూరి, కొమురవెల్లి, జగదేవపూర్, మర్కుక్, తోగుట, రాయపోల్ ఎఫ్‌పీసీ చైర్మెన్లు, సభ్యులు, రైతులు తదితరులున్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూరు గ్రామ సర్పంచ్ జీడికంటి సుదర్శన్ గ్రామస్తుల డబ్బులు వాడుకున్నందుకు అతన్ని వెంటనే టీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని బీజేవైఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచి దగ్గరకు గ్రామస్తులు న్యాయం కోసం వెళితే ప్రజలను పంచాయితీ చెప్పేందుకు దడవతులు డబ్బులు పెట్టాలని ప్రజలను వేధిస్తూ దడవతు డబ్బులను వాడుకుంటున్నాడని ఆయన ఆరోపించారు. ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న సర్పంచ్‌పై బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. లద్నూర్ గ్రామ సర్పంచ్‌లాగే మండలంలోని అన్ని గ్రామాలలోని సర్పంచులు ఇలాగే దడవతులు పెట్టుకొని ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షుడు భాను నర్సయ్య, చంద్రశేఖర్ రెడ్డి, బుచ్చయ్య, వీరయ్య, ప్రశాంత్, సతీష్, పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

నవతెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజిత ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీఆర్‌పై డాక్టర్ వినోద్ రెడ్డి సిబ్బందికి అవగాహన కల్పించారు . అనంతరం డాక్టర్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వ్యక్తిని సీపీఆర్ ద్వారా ఎలా కాపాడాలో ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ శేషగిరి ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.